# ఆనాటి చెలిమి ఒక కల

A అడల్ట్స్ ఓన్లీ!

## అత్తలూరి విజయలక్ష్మి

ట్రైను కదలడానికి ఇంకా పది నిమిషాలుంది. హిగిన్ బాదమ్స్ వైపు నడిచి మాగజైన్స్ చూస్తోంటే నా భుజం మీద చేయి పడింది. ఉలిక్కిపడి చూశాను.

అశోక్..


ఒక్కసారిగా అతణ్ణి కావలించుకున్నాను.

"నువ్వా! మై గుడ్‌నెస్..ఎంతకాలమైంది మనం కలిసి..ఎలా ఉన్నావురా?"

"ముందు నీ సంగతి చెప్పు..నువ్వెక్కడ ఉన్నావు? ఏం చేస్తున్నావు?"

"హాయిగా ఉన్నాను. ఒక భార్య-ఇద్దరు పిల్లలు. టాటా కంపెనీలో ఎగ్జిక్యూటివ్‌ని..పంజగుట్టలో స్వంత ఇల్లు..నీ సంగతి?"

అశోక్ పకపకా నవ్వాడు. ఆ నవ్వులో చాలాకాలం తరువాత పొందిన హృదయపూర్వకమైన ఆనందం కనిపించింది. "నాక్కూడా ఒకే భార్య..ఒక పాప..దాదాపు ఇరవై రోజులైంది మస్కట్ నుంచి వచ్చి..మళ్ళీ రెణ్ణెల్లలో వెళ్లిపోతాను..ఇంతకీ ఎక్కడికి ప్రయాణం?"



"ఆఫీస్ పనిమీద నాగపూర్ వెళ్తున్నాను. జస్ట్ ఫోర్‌డేస్..."

"అరే..నాగపూరా! శీలా నాగపూర్‌లోనే ఉంది. నేనక్కడ నాల్రోజులుండి మొన్ననే వచ్చాను."

"శీలా నాగపూర్‌లో ఉందా? వండ్రపుల్. అడ్రస్ ఇవ్వు.." నా మాటలు పూర్తికాకుండానే, మైక్‌లో ఎనౌన్సర్ కంఠం వినిపించింది. రైలు బయలుదేరబోతోందని.

అశోక్ హడావుడిగా అన్నాడు "ఫోన్ నెంబరు నోట్ చేసుకో. అడ్రస్ అక్కడే తెలుసుకోవచ్చు.."

అశోక్ ఫోన్ నెంబరు చెప్పాడు.

"ఓ.కె. రాగానే నిన్ను కలుస్తాను. సీయూ.." అంటూ పరిగెత్తి కదుల్తోన్న రైలు ఎక్కాను.

రైలు వేగం పుంజుకుంది. నాగపూర్ వెళ్ళేంత వరకూ బోల్డు కాలక్షేపం..జ్ఞాపకాల దొంతర్లు కదిలించాను.

అశోక్, శీలా అన్నాచెల్లెళ్ళు. మహారాష్ట్ర బ్రాహ్మలు. వాళ్ళమ్మ, శీలా రెండేళ్ళ పిల్లగా ఉన్నప్పుడే చచ్చిపోయింది. వాళ్ళ నాన్న ఆ ఇద్దరు పిల్లల్ని పెంచలేకా, మళ్ళీ పెళ్ళి చేసుకోలేక ఎటో వెళ్ళిపోయాడు. ఐదేళ్ళ అశోక్, చెల్లెలి చేయి పట్టుకుని అమ్మమ్మగారింటికి చేరాడు. ఆ అమ్మమ్మవాళ్ళే మా ఇంటి పక్కన ఉండేవాళ్ళు.

కొంతకాలం గడిచాక అశోక్‌వాళ్ళ నాన్న తిరిగి వచ్చాడు. ఉద్యోగం లేక ఆయన చేత ఓ సైకిలు రిపేరు షాపు పెట్టించి, అక్కడే ఓ గది ఇచ్చారు వాళ్ళు. ఆ గదిలో అశోక్, శీలాలను తోడుగా పెట్టుకుని ఆయన జీవితం ప్రారంభించాడు. శీలాకి పన్నెండేళ్ళు వచ్చేటప్పటికి అమ్మమ్మ, తాతయ్య ఏడాది తేడాలో చనిపోయారు. అప్పట్నించీ ఆ ఇంట్లో శీలానే తండ్రికీ, అన్నకీ వండిపెట్టే దిక్కైంది. తండ్రి కొన్నాళ్ళు బాగానే ఉన్నా, తరువాత తరువాత తాగుడికి అలవాటు పడ్డాడు.

అశోక్ మాత్రం తను బాగా చదువుకుని, మంచి ఉద్యోగం సంపాదించాలని, శీలాని బాగా చూసుకోవాలని అనుకుంటుండే వాడు. అందుకు తగిన కృషి కూడా చేస్తుండే వాడు..కాకపోతే అశోక్‌ది అంత పదునైన బుర్రకాదు. బాగా కష్టపడి చదవాల్సి వచ్చేది. శీలా ఇంటి పనులతో తీరికలేక, ఒక్కోసారి స్కూల్‌కి ఎగమం పెట్టేసేది. అన్నాచెల్లెళ్ళిద్దరూ వంతుల వారీగా నా దగ్గరకి వచ్చి, అర్థంకాని పాఠాలు చెప్పించుకుంటుండేవాళ్ళు.

నేను ఫస్టు క్లాస్‌లో, అశోక్ థర్డ్ క్లాస్‌లో పి.యు.సి. పాసయ్యాం.

వాళ్ళ నాన్న ఆరోగ్యం పూర్తిగా పాడైపోయింది. ఇల్లు గడపాల్సిన బాధ్యత అశోక్ మీద పడటంతో అతను ఓ స్టేషనరీ షాపులో ఉద్యోగంలో చేరాడు. పగలు స్టేషనరీ షాపులో..సాయంకాలాలు సైకిలు రిపేరు షాపు చూసుకుంటూ తండ్రినీ, చెల్లెల్ని పోషించసాగాడు.

దురదృష్టవశాత్తూ ఆమె పైకి చదువుకోవాలన్న కోరికను గుండెల్లోనే అణగదొక్కుకుని. కన్నీళ్ళ మధ్య నవ్వేసి- ఇంటి పనికి పూర్తిగా అంకితమైపోయింది.

సరిగ్గా ఏడాది జరిగాక..ఆమెకి పెళ్ళి చేసేయమని వాళ్ళనాన్న అశోక్‌ని పోరసాగాడు. ఎందుకోగానీ, శీలా పెళ్ళవుతుంటే నా మనసులో ఓ మూల బాధ కలిగింది. అమ్మతో అన్నాను.

"శీలా చిన్నపిల్ల కదమ్మా..అప్పుడే పెళ్ళేంటి?" అని.

"ఏం చేస్తారు పాపం! ఆ పిల్లకన్నీ కష్టాలే..కనీసం పెళ్ళయితేనన్నా సుఖపడుతుంది.."

అన్నది అమ్మ.

అశోక్ భగీరథ ప్రయత్నాలు ఫలించి ఓ సంబంధం కుది ... అక్కడక్కడా అప్పుచేసి పెళ్ళి ఏర్పాట్లు చేశాడు అశోక్. పదిహేడేళ్ళ షీలాకి ముప్పయ్యేళ్ళ ... కుమార్ అనే బిజినెస్‌మా న్‌తో పెళ్ళి జరిపించాల్సి వచ్చినప్పుడు అశోక్ నాదగ్గరకి వచ్చి బా ... ఏడ్చాడు. అతణ్ణలా ఓదా ర్చాలో నాకర్థం కాలేదు.

ఆరోజు ఆదివారం..నేను నా గదిలో కూర్చుని చదువు ... తున్నాను. గులాబీరంగు పూలున్న తెల్ల షిఫాన్‌చీరలో షీలా..ఓ అప్సరలా..గుమ్మప్పగించి ... స్తోన్న నాకళ్ళముందు చిటి కెలు వేస్తూ..''హలో'' అన్నది.

నేను తెప్పరిల్లాను. ''రా షీలా..కూర్చో'' మంచం మీద పక్క జరిగాను. షీలా..ఓ కుర్చీ లాక్కుంది.

''నీ పెళ్ళి నిశ్చయమైందని నాకు చెప్పఖర్లేదా!'' చిరుకోపంగా ... అడిగాను. నావైపు సూటిగా చూస్తూ అన్నది. ''నీకు సంతోషంగా ఉందా నా పెళ్ళి నిశ్చయమై ...''

''ఏం నీకు లేదా?'' అడిగాను.

షీలా నవ్వింది. తరవాత సన్నగా నిట్టూరుస్తూ అన్నది ... కు సంతోషం, దుఃఖం, విషాదం..ఇష్టాలు..అయిష్టాలు అనేవి ఉంటాయన్న సంగతి న ... లు తెలీదు. గాలివాటుకి కొట్టుకెళ్ళే ఓ ధూళి రేణువులా జీవితం ఎటు నడిపిస్తే అటు న ... వెళ్ళడమే నేను చేయగ ల్గింది. చేస్తున్నదీ కూడా..ఒకవేళ నేనిప్పుడు నాకీ పెళ్ళి ఇష్టం ... దని చెప్పినా..వినే వాళ్ళె వరు?''

ఆ స్వరంలో వినిపించిన బాధ..ఆవేదన..నాకెలాగో అన్పించి ...

పాపం షీలాకి ఈ పెళ్ళి ఇష్టం లేదు అనుకున్నాను.

''నీకేం అన్పించటం లేదా.వాసూ..నేను పెళ్ళి చేసుకుని ఇక్క ... ంచి వెళ్ళిపోతాగా..'' అడి గింది అదోరకంగా..

నేను ఇంకేం మాట్లాడలేకపోయాను. అంతేనా! అన్న ఆ ప్రశ్నకు నా దగ్గర సమా ధానమే దొరకలేదు.

నేనూ, షీలా ఇన్నేళ్ళలో అనేకసార్లు ఏకాంతంగా ఉన్నాం. రాత్రి పది-పద కొండు గంటలక్కూడా ఇద్దరం నా గదిలో కూర్చుని చదువుకున్నాం. కానీ..కానీ.. ఆనాటి ఆ ఏకాంతం ఏదోలా ఉంది. మా ఇద్దరి మధ్యా అంతులేని దూరం..షీలా మొహంలో ఎప్పట్లా నవ్వులేదు..ఎప్పుడు మెరుస్తుండే ఆ కళ్ళల్లో నీలినీడలు..

ఎందుకలా ఉంది? అనుకున్నానే కానీ..తనని అడగలేకపోయాను. కాస్సేప యాక ''నా పెళ్ళికి వస్తావా వాసూ?'' అడి గింది.

''భలేదానివే..నీ పెళ్ళి ఏర్పాట్లన్నీ నేనేగా చేస్తాను'' అన్నాను.

షీలా ఒక్కసారిగా వెక్కివెక్కి ఏడ్చింది..ఎందుకలా ఏడుస్తోందో అర్థం కాని నేను..చటుక్కున తనని దగ్గరికి లాక్కుని కన్నీళ్ళు తుడిచాను..నా గుండెల మీద కాస్సేపు అలాగే ఉండిపోయింది.

నాలో విచిత్రమైన స్పందన..షీలా స్పర్శ వింత, వింత భావాలు కలిగించింది..షీలా నానుండి దూరమవకూడదన్నట్టు అలాగే పొదివి పట్టుకున్నాను. కొత్త అను భూతి..మధురంగా ఉంది..మత్తుగా కూడా ఉంది...ఆ అనుభూతి అలా..శాశ్వతంగా..

షీలా చప్పున నా నుంచి దూరం జరిగి కళ్ళు తుడుచుకుంది.తరవాత షీలా వెళ్ళిపోయింది. అప్పుడు నా గదిలోంచి...ఆ తరవాత నా జీవితంలోంచి.అశోక్ కూడా వాళ్ళ నాన్న చనిపోయాక బొంబే వెళ్ళిపోయాడు.దాదాపు ఇరవై ఏళ్ళ తరువాత..అశోక్ కలిశాడు..

అశోక్‌ని చూడగానే షీలాను చూడాలని మనసు ఉవ్విళ్ళూరింది..ఎలాగైనా షీలాని కలవాలి.

నేను నాగపూర్‌లో దిగిన తరువాత రెండ్రోజులు ఆఫీసు పనితో ఊపిరి సలపలేదు..అను క్షణం షీలా గుర్తుకొస్తూనే ఉంది. మూడోరోజు..అశోక్ ఇచ్చిన నెంబర్‌కి ఫోన్ చేశాను. షీలానే మాట్లాడింది..నా స్వరం వినగానే ఆమె కంఠంలో ఉత్సాహం పరవళ్ళు తొక్కింది. ''ఎప్పుడొస్తావు త్వరగారా..'' అంటూ అడ్రసు చెప్పింది.

మధ్యాహ్నానికి బయల్దేరి జెండా చౌక్, ధరమ్‌పేట్‌లో వెతుక్కుంటూ వాళ్ళున్న అపార్ట్‌మెంట్‌కి వెళ్ళాను.నాకోసం ఎంతలా ఎదురుచూస్తోందో..తలుపు తీసిన వెంటనే గ్రహించాను షీలా కళ్ళల్లో కాంతిని..

చిన్నపిల్లగా నాకు దూరమైన షీలా ప్రౌఢలా మళ్ళీ కన్పించింది. గులాబీరంగు ఒళ్ళు..అందంగా, నిండుగా ఉంది.

అత్తగార్కి, పిల్లలకి నన్ను పరిచయం చేసింది.

ఇద్దరాడ పిల్లలు..పెద్దమ్మాయికి పద్దెనిమిదేళ్ళు..చిన్నమ్మాయికి పదహారేళ్ళు..తల్లిపోలికలే..

''ఆయన వచ్చేటప్పటికి రాత్రి పది దాటుతుంది..మావార్ని చూడాలంటే సూర్యోదయానికి ముందు, సూర్యాస్తమయం తరువాత రావాలి'' అంటూ నవ్వింది.

''పిల్లలెందరు? ఏం చేస్తున్నావు? ఎక్కడుంటున్నావు?'' వగైరా ప్రశ్నలతో ఉక్కిరిబిక్కిరి చేసింది.

నేను అక్కడ కూర్చున్న గంట సేపట్లో ఎన్నో కబుర్లు చెప్పింది..పూరీ చోలీ చేసింది..రవ్వకేసరి చేసింది...

అజాగ్రత్తగా పారేసుకున్న వస్తువు..అనుకోకుండా లభిస్తే పొందే ఆనందంలాంటిదేదో ఆమె కళ్ళల్లో కదు ల్తూనే ఉంది. మధ్య మధ్యలో అత్తగారి పనులు చూసుకుంటూ..గంటసేపూ నన్ను వంటరిగా అసలు వదల్లేదు..

''ఎలా వచ్చావిక్కడికి?'' అడిగింది.

''కంపెనీ కారులో వచ్చాను''

''డ్రైవర్ ఉన్నాడా?''

''లేదు..పర్సనల్ పనులకి డ్రైవర్ సర్వీసు తీసుకోను''

''వెరీగుడ్..అదే మంచి పద్ధతి. .అయితే పద అలా బైటికెళ్ళొద్దాం'' అంటూనే లోపలికెళ్ళి ఐదు నిమిషాల్లో చీర మార్చుకుని వచ్చింది.

''మీ అత్తగారు..ఏం అనుకోరా!'' సందేహంగా అడిగాను. నిర్లక్ష్యంగా నవ్వింది...''ఓ గంటలో వస్తాను'' అని ఇంట్లో పిల్లలకి,అత్తగార్కి చెప్పి బైటికొచ్చింది.

''ఇవాళ నిద్రలేచి ఎవరి మొహం చూశానో..ఇంత ఆనందం పొందగలిగాను..నిజంగా ఎంత మంచిరోజు వాసూ! నిన్ను మళ్ళీ చూడగలనని ఎప్పుడూ అనుకోలేదు..''

షీలా స్వరంలో విన్పిస్తోన్న మార్దవం, ఆర్తి నన్ను ప్రభావితుణ్ణి చేసింది.

''ఎక్కడికెళ్ళాలి?'' అడిగాను.

డైరెక్షన్స్ ఇస్తోంటే ఊరికి దూరంగా

## సెక్స్ ఫుడ్

పురుషుల ... సామర్థ్యం కొన్ని ఆహార పదార్థాలమీద ఆ ... పడి వుంటుందని పరిశోధ నల్లో నిర్ధారణ అ ... ంది. పూర్వం తిమింగలం కొవ్వు, ఖడ్గమృగ ... మ్ములు, ఊరపిచ్చుక తేహ్యాలు వాడేవా ... అయితే శాస్త్రజ్ఞులు రోజూ ఆహారంలో ... ఆహారపదార్థాలను తీసుకుంటే మగవ ... సెక్స్ సామర్థ్యం పెరుగు తుందని చెబుతు ... ఎక్కువ క్రొవ్వు ... ండే ఆహారపదార్థాల ... ఇంగా కొలెస్ట్రాల్ ... పురుషుల అంగం ... వుండే రక్తనాళాల్లో ... పేరుకుంటుంది. ... ఇంగా అంగస్తంభ ... తగ్గుతాయి. వత్తిడి ... టెన్షన్ కూడా మీ సెక్స్ సా ... ర్థ్యాన్ని ప్రభావితం చేస్తాయి. ఈ క్రింద ... ఆహార పదార్థాలు రెగ్యుల ... తీసుకుంటేసెక్స్ ... ర్థ్యం పెరుగుతుందంటు న్నారు సైంటిస్టులు.

గుమ్మడివిత్తు ... పరిమితంగా కాఫీతా గటం, విటమిన్ సీ ... ండే నిమ్మ, దానిమ్మ, కివీ పళ్ళు, టమోటాలు ... ఈ విటమిన్ వుండే ఆహార పదార్థాలు పళ్ళు, ఆకుకూరలు తీసుకోవాలి. రోజుకు 100ఐయు కంటే ఎక్కువ ఈ విట మిన్ తీసుకోకూడదు. మీ స్పెర్మ్ ఆరోగ్యంగా వుండాలంటే జింక్ తప్పనిసరి. జింక్ కోసం బీన్స్ గింజలు, తృణధాన్యం తీసుకోవాలి. కార్బోహైడ్రేట్స్ మరియు ఎమినో ఆసిడ్స్ వుండే ఆహారపదార్థాలు చేపలు, బ్రెడ్, గుడ్లు తీసు కుంటే సెరోటీన్ ఉత్పత్తి జరుగుతుంది. సెరో టీన్ కారణంగా మీ వత్తిడి, టెన్షన్ తగ్గుతాయి. బీ కాంప్లెక్స్ రెగ్యులర్‌గా తీసుకుంటే థయామిన్ మరియూ రైబోఫ్లేవిన్ లభ్యం అవుతాయి. వీటి కారణంగా టెస్టోస్టెరాన్ ఉత్పత్తి అవుతుంది. అర టిపళ్ళు, పాలు, మాంసం తీసుకోవాలి. సెక్స్‌సామ ర్థ్యానికి కాల్షియం చాలా అవసరం అందుకే డైరీ ఉత్పత్తులు, చేపలు, బ్రెడ్, కూరగాయలు తీసుకుంటే పుష్కలంగా కాల్షియం లభిస్తుంది.



ఆరోగ్యవంతమైన శరీరం, మనస్సు కోసం పైన చెప్పిన ఆహారాన్ని రెగ్యులర్‌గా మీరు తీసుకుంటే మీ సెక్స్‌సా మర్థ్యం ఇనుమడిస్తుంది. మదన యుద్ధంలో మీరు విజేతలు కావచ్చు.

-ఆదిత్య

ఇన్నో ఓ హాస్టల్ దగ్గర కారాపాను. మెంటల్లీ రిటార్డెడ్ చిల్డ్రన్ హాస్టల్ అది.

ఓ పన్నెండేళ్ళ కుర్రాడు..చొంగ కార్చుకుంటూ, ...రిచూపులు చూస్తూ వచ్చాడు.

అప్పటి దాకా ఉత్సాహంతో ఉరకలు వేసిన షీలా ...ళ్ళల్లో నీటి పొరలు..ఆ కుర్రాణ్ణి దగ్గరకు తీసుకుని క్యాడ్‌బరీ ఇచ్చింది. నావైపు చూసి అన్నది..''నా కొడుకు''

నేను నిశ్చేష్టుడ్నైనాను. ఈ పెర్రిబాగులవాడు షీలా ...డుకా ఎలా?'' కడుపులో దేవినట్లైంది.

పావుగంట ఆ కుర్రాడితో గడిపి, లోపలికెళ్లి మిస్ట్రెస్‌తో మాట్లాడి, కొంత డబ్బు ఇచ్చి..వచ్చి కారులో కూర్చుంది.

కారు పోనిచ్చాను..

''ఇలా ఎలా జరిగింది షీలా?'' అన్నాను.

''నా ఖర్మ..నేను ఏ విధంగానూ సుఖంగా, శాంతి... బతకడం దేవుడికిష్టంలేదేమో వాసూ! అందుకే నా జీవితం-అడుగడుగునా-అపజయా...-ఎగుడుదిగుడు మెట్లెక్కుతూ ఏ అంచుల్ని చేరతానో..నాకే తెలీడం లేదు..''

షీలాని ఏమని ఓదార్చాలో నాకు అర్థం కాలేదు.

''ఏదన్నా హోటల్‌కెళ్దామా?'' అడిగాను.

''వద్దు..వద్దు..ఇంటి దగ్గర పిల్లలు ఎదురు చూ...ంటారు. అత్తగార్కి అన్నం పెట్టే టైమ్ అయింది. అయినా ఈ ఊళ్ళో అందరూ తెలిసినవా...నా చుట్టూ ఓ ఇనపచువ్వల దడి ఉంది..అది దాటి రాలేను..అవునూ నీ ప్రోగ్రాం ఏవిటి?''

రేపు నేను బాంబే వెళ్తున్నాను..అక్కడ బహుశా రెండు, మూడు రోజుల పని ఉంటుంది..అట్నుంచి హైదరాబాద్.

షీలా దీర్ఘంగా శ్వాస విడిచింది.

''బాంబేలో ఎక్కడుంటావు?''

''మా గెస్ట్‌హౌస్ ఉంది.''

''ఫోన్ నెంబర్ ఇస్తావా?''

''ష్యూర్..'' పర్స్‌లోంచి గెస్ట్‌హౌస్ అడ్రస్, ఫోన్ నెంబరున్న కార్డ్ తీసిచ్చాను.

షీలాని డ్రాప్ చేసి, నేను గెస్ట్‌హౌస్‌కి వెళ్ళిపోయా... మర్నాడే బాంబే వెళ్ళాను.

రెండ్రోజులు గడిచాక..మూడోరోజు ఉదయం-ఫోన్ మోగింది..షీలాస్వరం..''వాసూ! నేనే ఇక్కడే దాదర్ నుంచి మాట్లాడుతున్నాను. అడ్రస్ నోట్ చేసుకో''

నేను ఆశ్చర్యంతో అలా ఉండిపోయాను. షీలా బాంబే వచ్చిందా?

నేను అన్యమనస్కంగానే అడ్రస్ నోట్ చేసుకున్నా... షీలా బాంబేరావడం నమ్మలేకపోతున్నాను. ఎందుకొచ్చింది? నాకోసమా? ఒక్కసారిగా చిత్రమైన పులకింత..?

సాయంత్రం నాలుగవుతుండగా-కారు తీసుకుని, దాదర్‌లో ఇల్లు వెతుక్కుంటూ వెళ్ళాను.నన్ను చూడగానే మధురంగా నవ్వుతూ ఎదురొచ్చింది షీలా..

''నా చిన్నప్పటి ఫ్రెండ్ వాసు..వాసూ! మా ఆడపడుచు ఆమె భర్త..ఇరుగో మావారు!''

నా కళ్ళు షీలా భర్త మీద సూటిగా పడ్డాయి. బాగా ...వుగా తెల్లగా, అసలు, సిసలైన బిజినెస్‌మాన్‌లా ఉన్నాడు.

అతడు బాగానే మాట్లాడాడు. కాస్సేపు కూర్చుని..

''షీలాని మీ ఇంటికి తీసికెళ్తానన్నారట కదా! నాకు ...నుంది..రాలేను...సారీ..'' అన్నాడు.

నేను ఆశ్చర్యంగా షీలా వైపు చూశాను.

కళ్ళతో మెత్తగా నవ్వింది.

''షీలా త్వరగా వచ్చేస్తావుగా-మరి నేను వెళ్ళొస్తా, అర్జంట్‌గా వెళ్ళాలి..సీయూ'' అంటూ నా చేయందుకుని కరచాలనం చేశాడు.

''మీరు మళ్ళీ డ్రాప్ చేస్తారా!'' కల్పన అడిగింది.

నేను మాట్లాడేలోగా షీలానే అన్నది. ''ఓ! తప్పకుండా''

కల్పన ఆమె భర్త దగ్గర సెలవు తీసుకున్నాను.

కారు దాదర్‌లోని ట్రాఫిక్‌ని తప్పించుకుని, బైట పడగానే కాస్త రిలీఫ్‌గా ఫీలై అడిగాను.

''ఏవిటీ సాహసం షీలా?''

నిర్లక్ష్యంగా నవ్వింది షీలా..''ఇప్పటికైనా నేనీమాత్రం సాహసం చేయకపోతే-నాకు మనిషికీ, యంత్రానికీ తేడా అసలు తెలీదు వాసూ! ఎప్పటికీ తెలీదు..''

''ఎక్కడికెళ్దాం?'' అడిగాను.

''నీ ఇష్టం నువ్వెక్కడికైనా తిప్పు...నీ దగ్గర ఎంత ఎక్కువసేపు కూర్చోగలిగితే అంత ఆనందం''

షీలా మాటలు, చేతలు నన్ను వివశుణ్ణి చేస్తున్నాయి. లేత వయసులో కూడా పొందని మధురానుభూతులెన్నో ఇప్పుడు నాలో కలుగుతున్నాయి.

షీలాకి నేనంటే ప్రేమా? లేక చిన్ననాటి నేస్తం చాలా కాలానికి కలిసినప్పటి ఆనందమా? ఏది?ఏదైనా..షీలా కళ్ళల్లో వెలుగు చూస్తోంటే నాకేదో గర్వం కలుగుతోంది.

ఆ గర్వంతోటే..కారు చాలా దూరం పోనిచ్చాను.

ఎక్కడా కారు దిగలేదు..అన్నీ కారులో కూర్చునే తిరిగాం..షీలా ఎన్నో కబుర్లు చెప్పింది. భర్త గురించి పిల్లల గురించి కాదు. తన చిన్నతనం పెళ్ళి అశోక్ గురించి..మా స్నేహం గురించి..నిజానికవి కబుర్లు కావు..కరిగిపోయిన కలలాంటి స్మృతులను మననం చేసుకోవడం.

బాగా చీకటి పడింది..టైము తొమ్మిదైంది..

''నాకాకలి వేస్తోంది. భోంచేద్దాం'' అన్నది.

నేను విస్తుబోయాను.

''లేట్ అయితే ఏమీ అనరా?'' అడిగాను.

''ఫోన్ చేస్తాను'' అన్నది.

కారు మంచి హోటల్ దగ్గర పార్క్ చేశాను. పక్కనే ఉన్న ఎస్.టి.డి బూత్ నుంచి కల్పన వాళ్ళకి ఫోన్ చేసింది.

''కల్పనా! ఈ రాత్రి నేనురాను..వాసు భార్య చాలా బలవంతం చేస్తోంది. ఇక్కడే ఉంటాను. రేపుదయం వస్తాను. మీ అన్నయ్యకి చెప్పు..ఓ.కె.''

నాకు మతిపోతోంది! షీలా మాట్లాడుతోందా నిజంగా! ఇదంతా కలా! నివ్వెరబోయి చూస్తున్న నన్ను చేత్తో తట్టి..''ఏయ్ ఏమిటలా నుంచున్నావు..'' అన్నది.

ఉలిక్కిపడి చూశాను. మృదువుగా నవ్వింది. ''పదలోపలికి''

పరిమళాలు వెదజల్లుతున్న ఎ.సి. మంద్రంగా విన్పిస్తోన్న మ్యూజిక్..గాజు మేడలాంటి హోటల్ డిమ్‌గా వెలుగుతున్నాయి లైట్లు..

''సౌత్ ఇండియన్ డిన్నరా? నార్త్ ఇండియనా?'' అడిగాను.

''నువ్వేం తీసుకుంటావు?''

చిన్నగా నవ్వాను. ''నిజానికి డ్రింక్ లేకుండా ఏ రాత్రి భోం చేయను. కానీ నువ్వున్నావుగా..సింపుల్‌గా''

నామాట పూర్తికాకుండానే అన్నది. ''డ్రింక్ తెప్పించు''

''షీలా!''మరోసారి నిశ్చేష్టుడ్నయాను.

''ప్చ్-కమాన్ ఆర్డర్ ఇవ్వు-''

రెండు జిమ్‌లెట్-వెజిటబుల్ రోల్స్-ఫ్రైడ్ మసాలాకాజు-వెజిటబుల్ ఫ్రైడ్ రైస్..పనీర్ మసాలా

నాకళ్ళు చెదిరేలా షీలా రెండు జిమ్‌లెట్స్ తాగేసింది.


ఇంకా రెండు ఆర్డరిస్తోంటే ''షీలా! కంట్రోల్'' అన్నాను.

''ష్..నో..రెస్ట్రిక్షన్స్'' నవ్వింది మనోహరంగా.

బైటికి నడుస్తోంటే అన్నది ''వాసూ! మైకంగా ఉంది నన్ను పట్టుకో''

ఆమె నడుం చుట్టూ చేయి వేసి కారు దగ్గరికి నడిపించాను.

సందేహం లేదు. షీలా ఇవాళ నాతో అన్ని విధాలా ఎంజాయ్ చేయడానికే వచ్చింది. భర్తకీ బంధువులకీ అబద్ధాలు చెప్పి, సంప్రదాయపు సంకెళ్ళు తెంచుకుని, బాధ్యతల దడి నుంచి పారిపోయి, నాకోసం, నాతో గడపటం కోసం వచ్చింది. ఈ అవకాశం సద్వినియోగం చేసుకోకపోతే నేనసలు మగాణ్ణే కాదు.



మనోవేగం కన్నా మించిన వేగంతో కారు గెస్ట్‌హౌస్‌కి తీసుకొచ్చా. రూంలోకి రాగానే షీలా మంచం మీద వాలిపోయింది.నేను ఆ ప్రక్కనే కూర్చుని..లాలనగా వెంట్రుకలు సవరిస్తూ అన్నాను. ''షీలా? ఏమైంది నీకు?''

షీలా మత్తుగా చూసింది నావైపు. అదోలా నవ్వింది.

నిశ్శబ్దంగా ప్రారంభమైన ఆ నవ్వు అలలు-అలలుగా సాగి- లాసేపు నవ్వింది..హఠాత్తుగా ఆ నవ్వు ఏడుపుగా మారింది. ఆమెని నా చేతులు అప్ర ...త్నంగా దగ్గరికి లాక్కున్నాయి. చప్పున నా ఒళ్ళో వాలిపోయి వెక్కి వెక్కి ఏడవటం ప్రారం ...ించింది.

అన్నేళ్ళ నుండీ కరడు గట్టి గుండెల్లో పేరుకుపోయిన ... నంతా కరిగి నీరైపోతున్నట్టు..మంచు పర్వతాలు కరిగి కాలవలుగా ప్రవహిస్తున్నట్టు ఏడ్చి ...

షీలా ఏడుస్తుంటే నా మనసు కరిగిపోయింది. పాపం! జీ ...ంలో ఏ సుఖం ఎరుగదు..కోరుకున్న జీవితం లభించకా..లభించిన జీవితంలో సంతృప్తి ...క నలిగిపోతోంది.

ఎంత ఫ్రస్ట్రేషన్! ఎంత వేదన!

ఇవాళ షీలాని ఆనందపెట్టాలి. ''షీలా!'' మొహం మీదికి వం ...ను.

గాఢంగా నిద్రపోతోంది.

''షిట్! ఎంత చక్కటి అవకాశం! నీకోరిక తీరేదిగా షీలా! ...నవసరంగా ఎక్కువగా తాగావు..అపురూపమైన ఈరాత్రి వృధా అయిపోయింది...అన్ని ...బద్ధాలు చెప్పి, అంత సాహసం చేసి..నాతో వచ్చింది..నిద్రపోడానికా! నీకు స్వర్గ సుఖాలు ...టే ఏవిటో తెలియ చేసేవాణ్ణి''

నిరాశగా చూశానామె వైపు..నా ఒళ్ళో తల పెట్టుకుని ...ంది..జుట్టంతా విడిపోయింది..పాలరాయిలా మెరుస్తోన్న శరీరం...ఎర్రటి పెదాలు..నున్న చెక్కిళ్ళు..వయసు పెరిగినా వన్నె తగ్గని సౌందర్యం..షీలాలో ఇంత అందం ఉందా?

నేనెందుకని గమనించలేదు అప్పట్లో...

గమనించి ఉంటే ఈ అందం నా స్వంతమయేదా!

ఏమో! కులం, భాష, అంతస్తు అడ్డం వచ్చేవేమో!

అప్పట్లో..నాకు ఇలాంటి ఆలోచన రాలేదు.

ఆలోచనల మధ్య ఎప్పుడో కళ్ళు మూతలు పడ్డాయి.

మృదువైన స్పర్శకి కళ్ళు తెరిచాను.

''గుడ్ మార్నింగ్'' తీయగా నవ్వింది.

తలంటుకున్న కురుల చివర్లు..నా చెంపమీద ముద్దుతోంది.

కొన్ని క్షణాలు నిశితంగా ఆమె వైపు చూసి గభాల్న దగ్గరికి లా... న్నాను. ఆ విసురుకి నా మీద పడింది.

''ఎందుకలా చేశావు రాత్రి?'' అడిగాను.

షీలా కళ్ళు వాల్చింది. ''ఏం చేశాను?''

''నీకు తెలీదా? అంత ఎందుకు తాగావు? ఇంత సాహసం చేసి ...ి నిద్రపోడానికా?''

షీలా చురుక్కున చూసింది.

నా చేతులు వదిలించుకుని--దిండుకానుకుని కూర్చుంది.

''వాసూ! నిజం చెప్పనా? నేను నిన్ను పిచ్చిగా ప్రేమించాను. [... ...ిస్తున్నాను. ప్రేమిస్తూనే ఉంటాను. అప్పట్లో చెప్పే ధైర్యం లేక చెప్పలేకపోయాను. కానీ నేను ...ప్పినా ఏం ప్రయోజనం ఉండేది కాదులే. ఎందుకంటే నీకు నేను నీ స్నేహితురాలినన్న భ... ...ం తప్ప నామీద మరో భావం లేదు కదూ! అన్నయ్యనీ, నన్నూ ఒకేలా ట్రీట్‌చేశావు కదూ!''

నేను మాట్లాడలేదు. ''నిన్ను ప్రేమించాను'' అంటోన్న ఆమె స్వరం చెవుల్లో తేనె కురిపిస్తున్నట్టు-అది ఒక్కో చుక్కా..గుండెల్ని తీయగా తాకుతున్నట్టు..ఆ అనుభూతి ఆస్వాదిస్తూ నిశ్శబ్దంగా ఉండిపోయాను.

షీలా మళ్ళీ అన్నది..''వాసూ! నువ్వు మగాడివి. మగవాళ్ళు స్త్రీ శరీరాన్ని మాత్రమే చూడగలరు..కానీ మనసుని..చూడలేరు.చిన్నప్పట్నించీ కష్టాలు, కన్నీళ్ళు, బాధ్యతలు తప్ప మరే అనుభూతికి నోచుకోని దాన్ని..కనీసం భర్త నాకు సరైన జోడీ కాకపోయినా..సుఖం ఉంటుందనుకున్నాను..డబ్బుతో..అదీ లేదు. ఇల్లుంది..ఇంట్లో ఖరీదైన ఫర్నిచర్ ఉంది. అది మెయిన్‌టైన్ చేయాల్సిన బాధ్యత నామీదుంది. అత్తగారుంది..ఏ లోటూ లేకుండా ఆవిడ ఆఖరి ప్రయాణం సుఖంగా జరిగేలా చూడాల్సిన బాధ్యతా నాదే. పిల్లలున్నారు. వాళ్ళపట్ల ఓ కర్తవ్యం- ఆయన ఉన్నారు. భార్యగా ఆయనకే లోటూ లేకుండా చూసుకోవాలి. కానీ...కానీ..నేనున్నాను-నాక్కొన్ని కోరికలు..ఆశలు..ఉంటాయి. నాకో మనసుంది..దానికి అనుభూతులుంటాయి. వాటి రుచి తెలియచేయాలి..ఈ ఆలోచన అటు భర్తకి ఇటు పిల్లలకి ఆఖరికి నన్ను సృష్టించిన ఆ దేవుడికి్కూడా లేదు.

కష్టాలు..సమస్యలు..బాధ్యతలు..కర్తవ్యాలు..అన్నీనాకే..

మగపిల్లాడు..వాడు చూస్తే అలా ఎందుకూ..ఆఖరికి జీవించడానిక్కూడా పనికిరాకుండా ఉన్నాడు.

ఆడపిల్లలు..ఇంకా మైనార్టీ కూడా తీరలేదు. పెద్దది ఎవడ్నో ప్రేమించింది. వాణ్ణిచ్చి వెంటనే పెళ్ళి చేస్తావా? ఛస్తావా అని కూర్చుంది..ఆయనకి తెలిస్తే చంపేస్తారు. ఆయనకి కోపం రాకుండా నేనే అనునయించాలి..కానీ నాకు కోపం రాకూడదు.

ఇహ రెండోది. చదువులేదు. సినిమాలు..స్నేహితులు, వాసూ! నాకొక్కసారి అనిపిస్తుంటుంది..నేనింకా పిచ్చిదాన్ని ఎందుకు కాలేదా అని

బహుశా..ఈ రాత్రి కోసమే ఇంతకాలం నుంచీ నేనిలా ఉన్నానేమో!

నిజం వాసూ! వాసూ! అగ్నిగుండంలాంటి ఈ బ్రతుకులో ఒక్కరోజు..ఒక్కరోజు నేను నా కోసం బ్రతక్కూడదా!''

నేను షీలావైపే చూస్తున్నాను. అవాక్కై అప్రతిభుణ్ణై.

''చెప్పువాసూ! బ్రతక్కూడదా?..నాన్నకోసం, అన్నయ్యకోసం..భర్త కోసం..పిల్లల కోసం..ఇలా..ఇతరుల కోసమే కానీ..నేను ఒక్కరోజు నాకోసం బ్రతకాలని నాకెప్పట్నుంచో కోరిక.. నీరాక..నా కోరికకు ఓ రూపాన్నిచ్చింది..అనుకోకుండా నువ్వు వచ్చి వెళ్ళిన రాత్రే ఆయన వచ్చి బాంబే వెళ్ళాలి బిజినెస్ పని మీద అన్నారు.

నా మనసు ఎగిరి గంతేసింది..నా సంతోషం..కోరిక ఆపుకోలేకపోయాను. ''నేనూ రానా! నా ఫ్రెండ్స్ అనుకోకుండా ట్రాన్స్‌ఫర్ అయివచ్చారు. ఓ పూట వాళ్ళతో ఉంటాను..'' అని అడిగాను. సరే అన్నారు మంచి మూడ్‌లో ఉన్నారేమో-వాసూ! నేను ఆయనకి అబద్ధం చెప్పి వంచించానని తెలుసు..అలా చేయడం తప్పని తెలుసు..కానీ చేశాను.

అలా చెప్పకపోతే..నేను నా కోసం బ్రతికిన ఈ రాత్రి నేను పొందగలిగేదాన్నా..లేదుకదూ!

నీతో కలిసి తిరిగాను..తాగాను..ఏకాంతంగా ఒక రాత్రి ఒక మంచం మీద పడుకున్నాను..చాలా దిగజారిపోయానని అనుకుంటున్నావు కదూ!

కానీ కాదనుకుంటున్నా నేను..ఎందుకంటే...నా మానసికానందం కోసం నేనిలా చేశాను. నా మనసంతా ఇన్నేళ్ళుగా నిండిపోయి ఉన్న నీతో-గడిపిన ఈ రాత్రి, నా బ్రతుక్కే శుభరాత్రి..నాక్కావలసింది..శారీరకానందం కాదు వాసూ! ప్రేమకి పరాకాష్ట సెక్స్ ఎన్నటికీ కాదు. ప్రేమకి పరాకాష్టే లేదసలు. ఎండి బీటలు వారిన నా జీవన మైదానంలో ఈ రాత్రి నేను పొందిన ఆనందం ఓ తొలకరి జల్లులాంటిది. ఇది చాలునాకు..శేష జీవితం హాయిగా గడిపేస్తాను. ఆడపిల్లలు కలిగిస్తోన్న మనఃక్లేశాన్ని..ఆ పసివాడి దౌర్భాగ్యాన్ని అన్నీ భరిస్తాను..ఈ రాత్రి తలచుకుంటూ..

నా యౌవనం..నా అందం..నా జీవితం వృధా అయిందన్న చింతే ఇంక నా మనసులోకి రానివ్వను. థాంక్యూ వాసూ! థాంక్యూ వెరీమచ్..నన్ను డ్రాప్ చేయాలిగా..లే వాసూ!''

షీలా కళ్ళల్లోకి చూస్తున్నాను..నేను వచ్చిందగ్గర్నుంచీ ఆ కళ్ళల్లో కనిపించిన నీలినీడలు ఇప్పుడులేవు...

స్వచ్ఛంగా..స్ఫటికంలా ఉన్నాయి.

మనసులోని వేదన...బాధ..అసంతృప్తి అన్నీ మంచుతో కడిగినట్టు..ప్రశాంతంగా..ఆహ్లాదంగా ఉంది ఆమె మొహం.

''లే వాసూ!'' గోముగా అన్నది.

మంత్ర ముగ్ధుడిలా లేచాను..ఆమె చేయందుకుని..

''హేట్సాఫ్ షీలా, ఐలవ్ యూ'' మనస్ఫూర్తిగా అన్నాను. ★

